# వారధి

**— డా. డి.ఎ. సత్యనారాయణ**

చుట్టూ చీకటి—దూరాన ఊరు క్రమంగా నిద్రలోకి జారుకుంటుంది. డిసెంబర్ నెల, చలిలో ఒంటరిగా రోడ్డు మీద నిలబడ్డాను. పగలంతా ఎంతో రద్దీగా ఉండే టీ కొట్లు, పాన్‌షాపులు నిశ్శబ్దంలో భాగమయ్యేయి.



ఆలోచనలకి అంతరాయం కలిగిస్తూ దూరం నుండి వినిపిస్తుంది బస్సు హోరు! మరి కొద్ది సేపటికి "రాజంపేట—హైదరాబాద్" బస్ పందు ముత్తయిదువులా వచ్చి ఆగింది.

టికెట్ తీసుకొని కిటికీ ప్రక్కసీటు చూసుకొని కూర్చున్నాను. ఇంతలో నా భుజం పై బలమైన చెయ్యి పడింది. ఉలిక్కిపడి వెనుదిరిగాను. ఎదురుగా కిరణ్!

'హల్లో కిరణ్........ వాట్ ఎ సర్‌ప్రైజ్?' అంత వరకూ నా ఒళ్ళోనే ఉన్న సూట్‌కేస్‌ని పైనున్న రాక్‌లో పెట్టి కిరణ్‌కి నా ప్రక్కచోటు ఇచ్చాను. కిరణ్ పలకరింపుగా నవ్వాడు. ఎన్నాళ్ళకి మళ్ళీకలిసాం. కిరణ్ ఎం.ఎ. ఎకనామిక్స్‌లో గోల్డ్‌మెడలిస్ట్. ఐదేండ్లనాటి యూనివర్సిటీ రోజులు గుర్తుకు వచ్చాయి.

"ఎంతవరకూ ప్రయాణం....?" కిరణ్‌ని అడిగాను. నవ్వాడు కిరణ్, కాని జవాబు చెప్పలేదు. ఏదో ఆలోచిస్తున్నట్లు ఉన్నాడు. ఆనాటి ఉత్సాహం లేదు కిరణ్‌లో.

"నీవు ఎంత వరకు భాయ్?"... ఆలోచనలనుండి తేరుకొని అడిగాడు కిరణ్.

"హైదరాబాద్".... చెప్పాను. ప్రశ్నార్థకంగా చూసేడు కిరణ్.

"ఏముంది ఉద్యోగాల వేట... ఎ.పి.పి.యస్.సి. ఇంటర్వ్యూ సెలక్ట్ కోసం.... పదిహేను వేలు..." కాస్త ఆగి రహస్యం చెప్పేశాను కిరణ్‌కి. అది విన్న కిరణ్ నావైపు అదోలా చూచేడు. లంచాలు, రికమెండేషన్స్ అంటే బొత్తిగా గిట్టదు కిరణ్‌కి.

"ఇంతకూ నువ్వేం చేస్తున్నావ్?" పైనున్న నా సూట్‌కేస్ వైపు ఓ మారుచూచి, అడిగాను కిరణ్‌ని.

"..... సెల్ఫ్ ఎంప్లాయిమెంట్"... క్షణం ఆగి చెప్పాడు కిరణ్.

సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్..? ఒత్తిపలుకుతూ అడిగాను. సమాధానంగా నవ్వాడు కిరణ్.

"ఏం చెయ్యను మరి.. నాకు అటు రికమెండేషన్స్ కాని.... ఇటు లంచాలు పెట్టే స్తోమత కాని లేదని నీకు తెలుసుగా, అందువల్ల ఆ రెండూ అవసరం లేకుండానే నా ఉద్యోగాన్ని నేనే సృష్టించుకున్నాను. గోల్డ్‌మెడల్స్, యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్‌లు ఏవీ నాకు ఉద్యోగాన్ని చూపించలేక పోయాయి. సో... సెల్ఫ్ ఎంప్లాయిమెంట్..!" మరలా నవ్వాడు కిరణ్. కిరణ్ నవ్వు అమ్మ ఒంటి మీది నగలను గుర్తుకు తెచ్చింది. ఎందుకో కిరణ్‌కి ఆ విషయం కూడా చెప్పాలనిపించింది. అదే చెప్పాను. జాలిగా చూచాడు నావైపు. కిరణ్‌లాగా ఆదర్శం అంటూ ప్రాకులాడే వ్యక్తినికాను. ఏదో విధంగా పనిని నెరవేర్చుకోవాలనే తత్త్వంనాది. ఆడవారికి సహజంగానే నగలంటే ఎంతో మోజు ఉంటుంది. అమ్మసైతం నగలమ్మడానికి ఒకపట్టాన ఒప్పుకున్నాదా? నాన్న నేను కలిసి అమ్మని ఒప్పించేటప్పటికి తల ప్రాణం తోకకి వచ్చింది.

ఏదో తెలియని ఉద్వేగం నాలో సుదులు తిరుగు

లన్నింటికి ఉత్సాహంగా సమాధానం చెప్పాను. ఇంటర్వ్యూ అయిన తరువాత మరొక్కసారి మా ప్రజాప్రతినిధిని కలుసుకొని ఆ రాత్రే ఊరికి బయలు దేరాను.

* * *

రోజూ లైబ్రరీకి వెళ్ళి రిజల్ట్ కొరకు పేపర్ చూడసాగాను. దాదాపు మూడు నెలల తర్వాత ఒక రోజు జ్వరంతో ఇంట్లో పడుకొని ఉన్నాను. అందువల్ల ఆ రోజు లైబ్రరీకి వెళ్ళలేదు. లైబ్రేరియన్ పిలుస్తున్నాడంటూ ఒక కుర్రవాడు కబురుతెచ్చాడు. నాకు పేపర్ చదివే అలవాటులేదు. ఇన్ని రోజులు కేవలం రిజల్ట్ కొరకే పేపర్ తిరిగేస్తున్నాను. లైబ్రరియన్ కబురు చేశాడంటే బహుశా రిజల్ట్ వచ్చి ఉంటాయనే ఉద్దేశంతో లైబ్రరీవైపు బయలుదేరాను. లైబ్రరీని సమీపిస్తుంటే కాళ్ళు సన్నగా వణకసాగాయి. గుండెలో ఏదో తెలియని దడ. నన్ను చూచి నవ్వుతూ దగ్గరకి వచ్చాడు లైబ్రేరియన్. అతని చేతుల్లో దినపత్రిక చూడగానే నా గుండె చప్పుడు నాకే వినిపిస్తుంది. నా కళ్ళు రిజల్ట్ నెంబర్ల వెంట పరుగు తీసాయి. ఆ యాభై నెంబర్లలో నా నెంబర్ కోసమై వెతికేను. ఫ్యాన్ క్రింద ఉన్నా ముఖంనిండా చెమట. నా అవస్థగమనించి లైబ్రేరియన్ నా చేతుల నుండి పేపర్ తీసుకొని నా నెంబర్ అడిగి తనే చూడసాగాడు.

'కంగ్రాట్స్.... నెంబర్ 955 కదూ?'

'నో.... నో..... 956.'

'మై గాడ్... సారీ మైడియర్ ఫ్రెండ్... 955 తరువాత 957 ఉంది'

అంతే.......... ఇంటికి ఎలా వచ్చానో నాకే తెలియదు. అప్పుడే పొలంనుండి వచ్చిన నాన్న నా అవతారం చూచి గాభరాపడుతూ నా భుజంపట్టి ఆపాడు. నాన్న కాళ్ళదగ్గర కుప్పకూలి పోయాను.

* * *

పెరిగిన గడ్డం, మాసిన గుడ్డలతో ఉన్న నన్ను పురుగును చూచినట్లు చూసాడు ''ప్రజాప్రతినిధి.''

'ఇంటర్వ్యూలో నీ ఫర్ఫామెన్స్ కూడా ఉండాలన్నాను కదా? లేకుంటే ఎలా సెలక్ట్ అవుతావను కొన్నావ్?' కారా కిళ్ళీ నములుతూ అడిగాడు.

''మరి డబ్బులు......'' వాదించే ఓపిక లేక నసిగాను.''

''వాట్? డబ్బులా? డబ్బులేమిటి?'' చూసాడు.

''తుప్...ప్....ప్.....'' కాండ్రించి ఉమ్మేశాను ప్రజాప్రతినిధి మొఖంపై అసహ్యంతో బయటికి వచ్చాను. పుట్టి పెరిగిన ఊరు, ఊరులోని అమ్మ, అమ్మ నగలు అన్నీ గుర్తుకు వచ్చాయి. వాళ్ళకి నా ముఖం ఎలా చూపను?

కిరణ్‌కీ ప్రజాప్రతినిధికీ ఏమిటీ తేడా ఏమిటా అని ఆలోచిస్తూ నడుస్తున్నాను.

**జీవన రహదారిలో చీకటి మలుపులో చిత్రమైన దోపిడీ!** ○

# హేపీ బర్త్‌డే

ఏప్రిల్ 20 నుండి 27వ తేదీ లోపల పుట్టిన రోజు జరుపుకుంటున్న పాఠక విజేతలకు 'ఉదయం వీక్లీ' అభినందనలు.

## 'హేపీ బర్త్‌డే' పాఠక విజేతలకు 'ఉదయం వీక్లీ' అభినందనలు



ఎ. గోవిందు, పుట్టినరోజు 20–4–89 తల్లాడ



జి.రఘునాథప్ప పుట్టినరోజు 21–4–89 హైదరాబాద్



లావణ్య(పింకి) పుట్టినరోజు 22–4–89 గుంటూరు



ఎ. శ్రీధర్ పుట్టినరోజు 23–4–89 హైదరాబాద్



ఎ.శ్రీనివాస్ పుట్టినరోజు 24–4–89 హైదరాబాద్



డి. శ్రీనివాస్ పుట్టినరోజు 25–4–89 జానాపూర్



ఎ. విజయరేఖ పుట్టినరోజు 26–4–89 కడప

### జనరల్ విజేతలు:

ఎస్. రఘుబాబు, హైదరాబాద్, కె. నాగభూషనమ్మ, కుయ్యేరు, బి. శ్రీనివాస్, నక్కొండ, యం.బి. దుర్గాపతి, బంగారు పాళ్యం, రమాదేవి, జోషి, నిజామాబాద్, ఎస్. నాగభూషణం, మెదక్, వెంకటేశ్‌నాయుడు, పురిమెల, బి. సురేష్ బాబు యాదవ్ ప్రొద్దుటూరు, వి.యస్. శరత్ కుమార్, అనంతరపూర్, పచ్చా–మాణిక్యాలరావు, భీమవరం, టి. సుప్రియ, మంకమ్మతోట.

పేరు: ____________
పుట్టిన తేదీ: ____________
చిరునామా ____________
సంతకం: ____________

మే 18 నుండి మే 25వ తేదీ లోపల పుట్టిన రోజు జరుపుకునే ప్రియ పాఠకులూ మీ ఫోటోతో పాటు ఈ కూపన్ పూరించి పంపండి ప్రచురిస్తాం. విజేతలైన పాఠకులకు 'ఉదయం వీక్లీ' ఓ ఆకర్షణీయమైన బహుమతి అందిస్తుంది.

### రంధ్రం ఉంది

నా మిత్రుడొకడు, సంగీత పరికరాలు అమ్మే షాపుకెళ్ళి గిటారు కావాలని అడిగాడు. ఆ షాపతను గిటారు ఒకటి చూపించాడు. దాన్ని బాగా పరిశీలించి దీనికి మధ్యలో పెద్ద రంధ్రం వుంది. మరొకటి ఇవ్వండి'' అన్నాడు. సంగీత పరిజ్ఞానం బొత్తిగా లేని నా స్నేహితుడు.

వి.వి.యస్.మూర్తి, చొదిమెళ్ళ